# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 22 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 83 పేజీలు 08 వెల : 6/-


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. స్టార్ క్యాంపెయినర్స్ జాబితా విడుదల

- బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు
- మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు




టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమో దం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్ని కల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో

మిగతా 8లో..

## గీత దాటితే.. ఏరి పారేస్తాం..

### ట్రంప్ ఫైనల్ వార్నింగ్




గాజాలో కాల్పుల విరమణ ఒప్పందంపై పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే వేగంగా.. వీరోచితంగా.. దారుణంగా దెబ్బకొడతామని స్పష్టం చేశారు. మిడిల్ ఈస్ట్ లో అమెరికాకు మద్దతు ఇచ్చే అనేక దేశాలు హమాస్ పై మిలిటరీ చర్యకు ఆమోదం తెలిపాయని.. హమాస్ తోక జాడిస్తే ఏరి పారేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడు జేడీ వాన్స్ , మిడిల్ ఈస్ట్ దేశాల అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్ కాఫ్ లు శాంతి ఒప్పందంపై సమావేశం జరిపేందుకు ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ కు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే హమాస్ అంతం వేగంగా.. వీరోచితంగా.. దారుణంగా ఉంటుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గీత దాటితే .. హమాస్‌ను

## తెలంగాణలో ఐదురోజులు భారీ వర్షాలు..!

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ : తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశాలున్నాయని వాతావ రణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యా హ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగా ళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ–వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఎన్నికల సంఘం ఫోకస్..

### ముగ్గురు పరిశీలకుల నియామకం




టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. ముగ్గురు సీనియర్ అధికారులను పరిశీలకులుగా నియమించింది. సాధారణ పరిశీలకుడిగా ఐఏఎస్ రంజిత్ కుమార్, పోలీస్ పరిశీలకుడిగా ఐపీఎస్ ఓంప్రకాశ్ త్రిపాఠి, వ్యవ పరిశీలకుడిగా ఐఆర్ఎస్ అధికారి సంజీవ్ నియమితులయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించింది. ఎన్నికల పర్యవేక్షణ కోసం వివిధ సర్వీసులకు చెందిన 470 మంది సీనియర్ అధికారులను నియమించింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ముగ్గురు సీనియర్ అధికారులను పరిశీలకులుగా నియమించించింది.

## మావోలంతా లొంగిపోవాలి

- మావోయిస్టులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- ప్రజాస్వామ్యయుతంగా పనులు చేసుకోవాలని సూచన
- బలిమెలలో మరణించిన 32 మంది పోలీసులకు 200 గజాల స్థలం
- గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ సభ



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ : అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన ప్రవంతిలో కలిసి పోవాలని, తద్వారా దేశ అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలని సిఎం రేవంత్ రెడ్డి పి లుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పో లీస్ గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమం లో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ పో లీసులపై ప్రశంసలు కురిపించారు. పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని, విధి నిర్వహణలో ఒక్కో సారి ప్రాణాలను సైతం పణం గా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణా లు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో దే శం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవ డం మనందరి కర్త వ్యం అని అన్నారు. మనకున్న బాధ్యతతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21' న పో లీస్ అమరవీరుల సంస్మరణ దినో త్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని తెలిపారు. గ్రేహౌండ్స్ కమాండోలు టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవ న్ కళ్యాణ్‌లు సంఘ విద్రోహ శక్తులతో పోరాడు తూ వీరమరణం చెందగా, అసిస్టెంట్ కమాండెం ట్ బానోతు జవహర్‌లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వ హణలో మరణించారన్నారు. మూడ్రోజుల క్రితం నిజామాబాద్‌లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారన్నారు. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని

మిగతా 8లో..

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనే తకాయిచి



జపాన్: అతివాద నేతగా పేరున్న సనే తకాయిచి జపాన్ తొలి మహిళా ప్రధానిగా ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళ వారం సనే తకాయిచిని ప్రధానిగా ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. దాంతో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనే తకాయిచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువసభలో అధికార పార్టీ మెజారిటీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజారిటీని కోల్పోయింది. దాంతో ఇషిబాపై ఒత్తిడి పెరిగి ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరుగగా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితోపాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకాయించి విజయం సాధించారు. ఇవాళ పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ, జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమి నుంచి తకాయిచికి భారీ మద్దతు లభించింది. దాంతో జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకాయిచి అరుదైన ఘనత సాధించారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్

### కానిస్టేబుల్‌ను హత్యచేసిన నిందితుడు హతం

### ఆస్పత్రిలో ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కొని ఫైర్ చేసే యత్నం

### ఆత్మరక్షణలో భాగంగానే కాల్పులు చేసినట్టు సీపీ ప్రకటన

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ : నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య చేసిన రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడు.. సోమవారం ఉదయం ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గన్ లాక్కొని ఫైర్ చేసేందుకు యత్నించగా.. పోలీసులు ఆత్మరక్షణలో భాగంగా కాల్పులు జరపడంతో రియాజ్ మృతిచెందాడు. ఈ ఘటనపై సీపీ సాయిచైతన్య విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆసిఫ్ అనే వ్యక్తి నిందితుడు రియాజ్‌ను పట్టించాడు. ఈ సమయంలో ఇద్దరూ గాయపడటంతో.. ఆసిఫ్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. రియాజ్‌ను నిజామాబాద్ జీజీహెచ్‌లో ఖైదీ వార్డుకు తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ ఆస్పత్రి అద్దాలను ధ్వంసం చేశాడు. రెగ్యూలర్ తనిఖీలలో భాగంగా అటుగా వచ్చిన ఏఆర్ పోలీసులు అతన్ని వారించారు. అదే సమయంలో ఏఆర్ కానిస్టేబుల్ నుంచి తుపాకీ లాక్కున్నాడు. దాన్ని ఇవ్వాలని చెబుతున్నా వినకుండా ట్రిగ్గర్ నొక్కి కాల్చేందుకు ప్రయత్నిస్తుండగా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఆత్మరక్షణలో భాగంగా ఏఆర్ ఎస్ఐ కాల్పులు జరిపారు. దాంతో కింద పడిపోయిన రియాజ్ లేవకపోవడంతో వైద్యులు పరిశీలించి మృతిచెందినట్టు నిర్ధారించారు. దీనికి సంబంధించి కేసు విచారణలో ఉంది.

తెల్లవారుజామున రియాజ్ అంత్యక్రియలు : రియాజ్ మృతదేహానికి ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు కుటుంబీకులకు అప్పగించారు. మంగళవారం తెల్లవారుజామున అంత్యక్రియలు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
22-10-2025
2

## బస్తీ బాటలో అంతరాయం లేని విద్యుత్తు...

### మండలంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు

### ఏఈ సురేందర్...

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి పట్టణంలో ఎలాంటి విద్యుత్ కోత లేకుండా స్పెషల్ లైన్ లతో అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా చేయాలని లక్ష్యంతో బస్తీ బాట నిర్వహిస్తున్నామన్నారు. తుంగతుర్తి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత కాలంలో లో వోల్టేజ్ తో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండవని ఇప్పుడు అలాంటి ఏమి రాకుండా ఎక్కడికక్కడ ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేసి అక్కడ ఉన్న విద్యుత్తు వాడకాలను బట్టి ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేస్తున్నామని రైతులకు మోటర్లు కాలకుండా నూతన టెక్నాలజీతో ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటిని పరిశీలిస్తూ ఇబ్బందులు ఏర్పడకుండా ఎక్కువ విద్యుత్తును అందిస్తున్నామన్నారు. ఈ మండలంలో విద్యుత్తు బండ రామారం గ్రామంలో సమస్యలు గుర్తించి పరిష్కరించడం జరిగింది, ఇకమీదట ప్రతి మంగళ గురువారాలు శనివారాలు బస్తీబాట నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రతి ఇంటిలో మీటర్లను అమర్చి ప్రభుత్వానికి విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది కావున ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ బిల్లులు ఫ్రీగా ఇచ్చే దానికన్నా ఎక్కువ కాల్చిన వారికి బిల్లులు కట్టాలని లేనియెడల చెడ్డ రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని పల్లె గ్రామాలలో విద్యుత్ అంతరాయాలు కలిగినప్పుడు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి తెలియపరచాలని తెలియపరిచినప్పుడు వారు మీ గ్రామంలో ఏమి జరిగింది ఎలా విద్యుత్తు రావట్లేదు అని చెక్ చేయడం తదుపరి లైన్ల ద్వారా ఎక్కడైనా జంపర్ కట్ అయిందా లేదా వైర్లు తలుగుతున్నాయా ఇంకేమైనా ఇబ్బందులు ఉంటే వాటిని సరిచేసి మీ గ్రామాలకు నిరంతరం విద్యుత్తును సరఫరా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యో పాపం విద్యార్థులు..!

- అరకొర వసతులతో అవస్థలు...
- ఎస్సీ సోషల్ వెల్ఫేర్ అద్దె భవనం
- ఐదవ తరగతి నుండి సెకండ్ ఇయర్ వరకు చదువుతున్న విద్యార్థులు
- తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్న విద్యార్థులు
- హాస్టల్ పక్కనే ఎర్రమట్టి క్వారీ
- నేల పైననే విద్యార్థుల పడక
- చుట్టూ దట్టమైన చిట్ట అడవి
- ఎక్కడ నుండి ఏ పాము తేలు వస్తాయో తెలియని పరిస్థితి
- భయాందోళనల నడుమ విద్యార్థులు
- పాడు బడ్డ బిల్డింగ్ లో విద్యాభ్యాసం
- పలుమార్లు పత్రికలలో ప్రచురీతమైన
- పరిస్థితుల పైన పట్టింపే కరువు





**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**

ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండల పరిధిలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యాల నడుమ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. తగిన సౌకర్యాలు లేని అద్దె భవనంలో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు చదువుకుంటూ నానా ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ పక్కనే ఉన్న ఎర్రమట్టి క్వారీ వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవిస్తుందేమోనని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. చుట్టూ దట్టమైన అడవి ఉండటంతో పాములు, తేళ్లు వస్తాయేమోనన్న భయంతో విద్యార్థులు రాత్రులు నిద్రపోలేకున్నారట. హాస్టల్‌లో పడకలు లేక నేలపైనే విద్యార్థులు నిద్రిస్తున్నారు. మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉండటంతో దుర్వాసనతో విద్యార్థులు అవస్థలు పడు తున్నారు. తగిన భోజనం, పౌష్టికాహారం అందక పలువురు విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనంలోని కిటికీలు పాడై ఉండటంతో తరగతి గదుల్లో గాలి సరిగా తిరగడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. పలుమార్లు సమస్యలను పత్రికల్లో ప్రస్తావించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని హాస్టల్‌ను సురక్షిత ప్రదేశానికి మార్చి, విద్యార్థులకు తగిన వసతులు కల్పించాలి,' అని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**

శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన పోలీసు అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలన్నారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పని తీరులో పోలీస్ సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భూ సేకరణ, ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, శాంతియుతంగా వేడుకలు జరగాలన్నా కూడా ప్రతి ఒక్క అంశంలో పోలీస్ సహకారం అవసరమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా యంత్రాంగానికి పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. దీపావళి, హెూళి, వినాయక నిమజ్జనం వంటి అనేక పండుగలు ప్రశాంతంగా జరుపు కోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, కృతజ్ఞతగా ఉండాలని, కానిస్టేబుల్ నుంచి డీజీపి వరకు నేర నియంత్రణ కోసం పాటు పడుతారని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే 100 కు ఫోన్ చేస్తారని, అన్ని విపత్కర సమయాలలో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే నని, 24 గంటల పాటు డ్యూటీలో ఉంటారని అన్నారు. పోలీసులు ప్రతిరోజు కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మన కోసం విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిపట్ల మనం నిరంతరం గౌరవ భావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల



కుటుంబాలకు శాంతి చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 లద్దాక్ ప్రాంతంలో దేశ సరిహద్దు కాపాడటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి మరణించారని, విధులలో ఉండి మరణించిన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా మనం నేడు పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫామ్ చాలా పెద్ద బాధ్యత అని, ప్రతి రోజు క్రిమినల్స్ తో పోరాటం, చాలా కష్టాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి లు ప్రసాద రావు, రామానుజం, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి అనాథాశ్రమ ద్వితీయ వార్షికోత్సవం కరపత్రం ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాకలోని యాదాద్రి అనాథాశ్రమం ద్వితీయ వార్షికోత్సవ కరపత్ర ఆవిష్కరణ శనివారం ఘనంగా జరిగింది. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు వరకల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ చిన్నోజి బ్రహ్మచారి, బీజేపీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్, గూడెల్లి శ్రీనివాస్, సీపీఎం సీనియర్ నాయకులు గాజుల అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు ఐతరాజు రాములు, టిడిపి మండల అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు, బిజిఐఎం మండల వైస్ ప్రెసిడెంట్ గండూరి అమర్నాథ్, పద్మశాలి సంఘ కార్యదర్శి గజం వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు రాయరాల సత్యనారాయణ, ఆశ్రమ కార్యదర్శి రావిరాల మల్లేష్, కే.సి.రెడ్డి, యాదవ రెడ్డి, కుకడాల వెంకన్న తదితరులు పాల్గొని కడపత్రాన్ని ఆవిష్కరించారు. నవంబర్ 9 (ఆదివారం), 10 (సోమవారం) రోజుల్లో ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ రాధాకృష్ణుల విగ్రహాల వాయి ప్రతిష్ఠాపన, 2510వ శ్రీ లక్ష్మీ రామ కోటి గీత ధ్యాన విశ్వశాంతి యజ్ఞం, అలాగే నూతన గదుప్రారంభోత్సవం నిర్వహించనున్నట్టు చెప్పారు. భక్తులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో విచ్చేసి తీర్థం, అన్నప్రసాదం స్వీకరించి భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రస్తుతం ఆశ్రమంలో 15 మంది అనాథ పిల్లలు ఉంటున్నారని, మరిన్ని 40 మందికి వసతి కల్పించేందుకు 10 గదులు దాతల సహకారంతో నిర్మించామని ఆశ్రమ అధ్యక్షుడు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు గీతా గాయత్రి హెూమం నిర్వహణ జరుగుతోందని చెప్పారు. ఆశ్రమంలో గోశాల కూడా ఉందని వివరించారు. ప్రతిరోజూ సుమారు 1,500 ఖర్చు అవుతుందని, పెళ్లిళ్లు, పుట్టినరోజులు, జ్ఞాపకార్థ వేడుకలు వంటి సందర్భాల్లో ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించవచ్చని కోరారు. ఆశ్రమ నిత్యావసరాలు, అభివృద్ధి కోసం దాతలు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాత సుఖీభవ'అని నిర్వాహకులు సందేశమిచ్చారు.

## పేద 'ఇంటి' నిర్మాణానికి రూ.15,000 ఆర్థిక సాయం

### స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని నిరూపించిన స్నేహితులు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేటజిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



తమతో చిన్ననాటి నుండి చదువుకున్న మిత్రుడు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటికి ఆర్థిక సహాయం చేసి స్నేహబంధం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. కష్టకా లంలో ఒకరికొకరు తోడుగా ఉండటాన్ని తెలియజెప్పారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ పాషా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమవంతుగా 2008-09 పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు ఆదివారం రూ.15000లను ఇంటి నిర్మా ణానికి ఆర్థిక సహాయం చేసి తమ మిత్రుడికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే బంధం స్నేహ బంధం అన్నారు. తమతో చదువు కున్న వ్యక్తి నిరుపేదరికంలో ఉంటూ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మం జూరు కాగా తమ వంతుగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన వారిలో మిరియాల యాకేష్, గిలకత్తుల మహేష్, పసుపులేటి వెంకన్న, చిటపాక శ్రీను, సందీప్, మహేష్ తదితరులున్నారు.

## పట్టపగలే మహిళను నరికి చంపిన దుండగులు..!

### ఏపూరి గ్రామంలో సంచలనం..

### హత్యకు ఉపయోగించిన కత్తి అక్కడే

**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలంలోని ఏపూరి గ్రామంలో పట్టపగలే దారుణ హత్య చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు మహిళను నడివీధిలోనే గొంతు కోసి హతమార్చారు. కోడిని అలలు చేసినట్లు ఆమె మెడపై బలంగా కోసిన దుండగులు, రక్తపు మడుగులో వదిలి అక్కడి నుంచి పరారయ్యారు. గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం.. హతురాలు బిక్షమమ్మ (40) అని గుర్తించారు. హత్యకు ఉపయోగించిన కత్తి కూడా ఘటనా స్థలంలోనే రెండు ముక్కలుగా విరిగి పడిఉంది. గ్రామంలో ఒక్కసారిగా భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనతో ఏపూరి గ్రామంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

### జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**



విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు ములుగు జిల్లా కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి., ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో పాటు అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనం పోలీస్ ఫ్లాగ్ డేను గంభీరంగా పాటిస్తున్నాము. దేశశాంతి భద్రత కోసం, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకునే రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడాక్‌లోని హాట్‌స్ప్రింగ్స్ వద్ద చైనా దళాల దాడిలో పది మంది ధైర్యవంతులైన భారతీయ పోలీసులు వీరమరణం పొందారు. వారి స్ఫూర్తి మనందరిలో సజీవంగా ఉంది" అని పేర్కొన్నారు. "పోలీస్ సేవ అనేది ఉద్యోగం కాదు ు ఇది బాధ్యత, త్యాగం, ప్రజాసేవ పట్ల అంకితభావం. ప్రతి పోలీస్ అధికారి తన ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజల భద్రత కోసం కృషి చేస్తాడు. ములుగు జిల్లాలో అడవి ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత మండలాలు ఉన్నప్పటికీ మన సిబ్బంది ధైర్యంగా విధులు నిర్వర్తిస్తున్నారు," అని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, వరదలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేయడంలో ములుగు పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు. అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి. వారి పరంపరను కాపాడేందుకు మనం ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు. తదనంతరం డీఎస్పీ రవీందర్ 2024-25లో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల వివరాలను తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌పి డీఎస్పీ కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐలు శ్రీనివాస్, దయాకర్, సురేష్, రమేష్, ఆర్యలు, స్వామి, సంతోష్, తిరుపతి, వెంకటనారాయణతో పాటు ఎస్సైలు, ఆర్ఎసైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం రోడ్డు విస్తరణతో రైతుల భూములు పోయే ప్రమాదం

### నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

### ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**



మేడారం రోడ్డు విస్తరణ పనుల పేరుతో ఏజెన్సీ ప్రాంతంలోని రైతుల పచ్చని పొలాలు, చిన్న వ్యాపారాలు నష్టపోతున్నాయని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ మండిపడ్డారు. భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధమైన నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఆదివాసుల జీవనాధారాలపై దెబ్బ కొడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "భూమిపుత్రుల పండుగ అయిన మేడారం జాతరలో ఆదివాసుల జీవన విధానం సంక్షోభంలో పడుతోంది. ఈ నేల 'జల్, జంగల్, జమీన్' అంటూ వీరులు రక్షించిన పవిత్ర భూమి. ఆ భూములు పోవడం అంటే ఆదివాసుల ఆత్మగౌరవాన్ని తాకడం," అని మనోహర్ వ్యాఖ్యానించారు. గ్రామసభ, పెసా సభ ఆమోదం లేకుండా రోడ్డు విస్తరణ పేరుతో పొలాలు, చిన్న షాపులు కూల్చివేయడం చట్టవిరుద్ధమని ఆయన ఆరోపించారు. "ఏ జీ.ఓ ఆధారంగా ఏజెన్సీ ప్రాంతాల్లో భూసేకరణ జరుగుతోంది? ఐదవ షెడ్యూల్ చట్టాలు అమలు అవుతున్నాయా? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి," అని ప్రశ్నించారు. మేడారం అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల కాంట్రాక్టులు, ఇసుక మైనింగ్ కమిషన్లు మంత్రుల మధ్య పోటీగా మారాయని ఆయన ఆరోపించారు. ఆదివాసుల కోసం నోట మాటలు తప్ప మరేం కనిపించడం లేదు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కూడా ఈ విషయంలో మౌనం వహిస్తున్నారని విమర్శించారు. రోడ్లు వేయడమే అభివృద్ధి కాదని, ఆదివాసుల జీవనోపాధి రక్షణే నిజమైన అభివృద్ధి అని ఆయన స్పష్టం చేశారు. "డిసెంబర్ 31 నాటికి మేడారం పనులు పూర్తి చేస్తామని చెబుతున్నారు. అదే తేదీకి ప్రతి ఆదివాసీకి పక్కా ఇల్లు, ప్రతి మండలంలో 100 పడకల హాస్పిటల్ నిర్మిస్తామని చెప్పగలరా?" అని మనోహర్ ప్రశ్నించారు. 1997లో 'సమతా వర్సెస్ బిర్లా' కేసులో సుప్రీంకోర్టు ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రైవేట్ సంస్థలకు భూములు, మైనింగ్ కాంట్రాక్టులు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. 2012లో హైకోర్టు కూడా ఆదివాసి రైతుల పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించిందని పేర్కొన్నారు. ఆ తీర్పులను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఆదివాసుల ఆగ్రహం ఉధృతమవుతుందని ఆయన హెచ్చరించారు. "ఆదివాసులపై అన్యాయం జరిగితే ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదు," అని మల్యాల మనోహర్ అన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవేర్నెస్

**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**





ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో వారాంతపు సంతలో వెంకటాపూర్ పోలీసులు సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ రాజయ్య, కానిస్టేబుళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
22-10-2025


# మధిరకు దక్కనున్న మరో గౌరవం..!

**వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డిని వరించునున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి!**

**ప్రజాప్రతినిధుల, నాయకుల కార్యకర్తల అభిప్రాయ స్వీకరణలలో వేమురెడ్డికే సుముఖం..**



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
మధిర ప్రాంతం ఎంతో రాజకీయ చైతన్యాన్ని కలిగి రాష్ట్రంలోనే విభిన్న పరిస్థితులు కలిగిన ప్రాంతంగా చరిత్ర ఉంది. ఇంతటి చరిత్ర కలిగిన మధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా మరో అరుదైన గౌరవం దక్కబోతుంది.మధిర మండలం మడపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా విశ్వసనీయతకు నిబద్ధతకు ఆశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించబోతోంది విషయం తెలిసిన మధిర నియోజకవర్గ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. భట్టి విక్రమార్క వెంట గత 20 సంవత్సరాలుగా పార్టీ పిలుపు మేరకు విధేయతతో పనిచేస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య భూమిక పోషించారు. కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి రాబోతుందన్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కార్యకర్తలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయాలు మరింత మెరుగా తీర్చిదిద్దేందుకు బట్టి విక్రమార్క వారి ముఖ్య అనుచరులైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కట్టబెట్టబోతున్నందుకు ప్రజల్లో హర్షధ్వానాలు రేకెత్తుతున్నాయి.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**
తెలంగాణ రైజింగ్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని, అందువల్ల "తెలంగాణ రైజింగ్ - 2047" సిటిజన్ సర్వేలో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు తమ విలువైన సూచనలు, అభిప్రాయాలను అందజేశారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సిటిజన్ సర్వేను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. గత వారం ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 25వ తేదీతో ముగుస్తుందని, జిల్లాలోని ప్రజలు www.telangana.gov.in/telanganarising వెబ్‌సైట్ ద్వారా తమ అమూల్యమైన సలహాలు, సూచనలను నమోదు చేయాలని ఆయన సూచించారు. శక్తివంతమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేడు వెంకటాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి**



**టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో బుధవారం ఉదయం 10 గంటలకు వెంకటాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రము, ఉదయం 11:30 గంటలకు నల్లగుంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, 12:30 గంటలకు జోహార్ నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, సీఈవో శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, డి సి ఎస్ ఓ, సివిల్ సప్లై డిఎం రామ్ పతి, వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు తదితరులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, హమాలీలు, సింగల్ విండో డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

**౨ ప్రజలకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**
తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల, బాలికలు-2లో ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం బంగారు గూడలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్ (బాలికలు)-2లో ఎక్సలెన్స్ సెంటర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వృద్ధి, అభివృద్ధికి ప్రతీకగా రూపొందించిన చార్టును కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఐఐటి, నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో విజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును ముందస్తుగా పరిగణనలోకి తీసుకొని టిజిఎంఆర్ఎస్ మెరుగైన అభ్యాసం, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ వివరించారు.అంతకుముందు కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కేప్టెన్ సలీమ్ ఉద్దీన్ లక్ష్యాలు, విజన్, విద్యార్థుల విద్యాసంబంధిత ప్రతిభను, అభివృద్ధిని ప్రోత్సహించే విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ కరీం అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ జి. పల్లవి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం, శాంతిభద్ర పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను మరువలేమని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని(ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో కల అమర వీరుల స్తూపం వద్ద బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని పోలీసులు మంగళవారం పోలీసుల అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బెల్లంపల్లి ఏసీపి ఏ రవి కుమార్, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి అమర వీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్ఛం ఉంచి, శ్రద్ధాంజలి ఘటించి, అనంతరం సాయిధ పోలీసులు శోక్ శ్రస్త్ర నిర్వహించి, మరణించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి త్యాగాలను వెలకట్టలేమని, ప్రతీ ఒక్కరూ పోలీస్ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగ ఫలం వల్ల గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమర వీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామన్నారు. అక్టోబర్ 21న జాతీయ పోలీస్ చరిత్రలో ఎర్రని అక్షరాలతో లిఖించబడిన రోజు అని,63 సంవత్సరాల క్రితం భారత సరిహద్దుల్లో పహారా కాస్తున్న పోలీసు దళాలపై చైనీయులు దాడి చేశారని, ఈ ప్రదేశాన్ని హాట్ స్ప్రింగ్ గా పిలవబడుతుందని తెలిపారు.ఈ ప్రదేశం లడక్ సమీపంలో అక్షయ చిన్ ప్రాంతంలో 19 అడుగుల ఎత్తులో ఉందని, 1959వ సంవత్సరంలో భారత్ - చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు.ప్రజల క్షేమం,సంరక్షణార్థం పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణ త్యాగం ఫలితంగా నేడు మనం స్వేచ్ఛగా ఉన్నామని, వారి పోరాట పటిమను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాలు ఎదురవుతున్న వాటిని అధిగమిస్తూ, ముందుకు సాగుతున్నామని తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐ లు, మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**
శాంతి భద్రతల పరిరక్షణ మరియు దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలను తెలంగాణలో తోలిసారిగ ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ ప్రత్యేక ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్,బోతు ఎమ్మెల్యే అనిల్ జాదవ్,డిసిసిబి చెర్మెన్ అడ్డీ బోజా రెడ్డి ఇతర శాఖల ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా పుష్పగుచ్చాలతో స్తూపం వద్ద ఘనా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహణలో అసువులు బాసిన 191 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేంద్రరావు చదువుతూ స్మరించుకోవడం విశేషం . ముందుగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, శ్రద్ధాంజలి ఘటించి, ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరుల పోలీస్ త్యాగాలను స్మరించుకున్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రితం లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మన పోలీసు సిబ్బందిపై చైనీయులు దాడి చేశారని, గుర్తు చేశారు.అమరులైన పోలీస్ లకు జోహార్లు తేలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘ విద్రోహశక్తులతో పోరాడి ప్రాణాలను కోల్పోయారని ఎస్పి తెలిపారు. అమరులైన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని ఎస్పీ అన్నరు.ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, డిఎంహెచ్వో నరేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, రెండవ బెటాలియన్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**



పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలోని పోలీసు అమరవీరుల స్థూపానికి కాంగ్రెస్ నేతలతో కలిసి అయాన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసుల సేవలను గుర్తుచేసుకోని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయమన్నారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఎలాంటి విఘాతం తలెత్తకుండా ప్రజలకు రక్షణగా నిలుస్తున్న పోలీసు శాఖ మరెన్నో విజయాలను సాధించాలని ఆకక్షించారు.ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న,ఎస్ కే అలీమ్, సమీఉల్లా ఖాన్, రాజు, మమ్మద్, మన్సూర్ ఖాన్, కొరటి ప్రభాకర్, స్క ఫయీమ్, షేక్ రహిమోదిన్, పోచన్న, ఎస్ కే అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి "పాలన పథకం" కీలకం

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**
అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి "పాలన పథకం" కీలకం అని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బలరాక్షక్ భవన్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పాలన పథకం"పై ఐసీడీఎస్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలన పథకం లక్ష్యాలు, అమలు విధానం, డేటా సేకరణ పద్ధతులు, మొబైల్ అప్లికేషన్ వినియోగం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర లీడ్ రాజారామ్ ప్రసాద్, ప్రోగ్రామ్ అధికారి మాణికప్ప ప్రధాన శిక్షణదారులుగా పాల్గొన్నారు. అనంతరం వారు రిక్షా కాలనీ, సంజయ్ నగర్, మహాలక్ష్మి వాడ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, కేంద్రాల పనితీరును పరిశీలించారు.అనంతరం అధికారులు జిల్లా కలెక్టర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పూల మొక్కను అందజేశారు. పాలన పథకం అమలు పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాలన పథకం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, పిల్లలు, గర్భిణీలకు శారీరక, మానసిక అభివృద్ధికి సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సమగ్రంగా పనిచేస్తే గ్రామస్థాయిలో సానుకూల మార్పులు కనిపిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మిల్క, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, సీడీపీఓలు సౌందర్య, శారద, ఉమాదేవి, నర్సమ్మ, వినూత్న, డీఎంసీ యశోద, సూపర్వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
22-10-2025


# పేరుకే నియోజకవర్గం.. అభివృద్ధిలో మాత్రం శూన్యం!

## నాయకుల నిర్లక్ష్యంతో తుంగతుర్తి వెనుకబాటు..

- చెరువును తలపిస్తున్న ఎస్సీ కాలనీ మెయిన్ రోడ్డు
- బస్ స్టాప్ భవనం, మూత్రశాలలు శిథిలావస్థలో అంతా పిచ్చి మొక్కలు...
- బస్ స్టాప్ అలా ఉంటే ఇక్కడికి ఎవరు వస్తారు..!
- తుంగతుర్తి మెయిన్ రోడ్డు నాలుగు దిక్కుల అస్తవ్యస్తంగా మారిన రోడ్డు పరిస్థితి
- ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ మురుగు నీరు చెత్తాచెదారం
- దుర్గంధ వాసన వెదజల్లుతున్న పట్టించుకోని పాలకులు అధికారులు
- ఎన్నోసార్లు వార్త కథనంలో వచ్చిన పట్టించుకోని వైనం..


బస్టాండ్


ఎంపీడీఓలో చెత్త





టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా (పోతరాజు వెంకన్న) తుంగతుర్తి మండల పరిధిలో అభివృద్ధి అనే మాట పుస్తకాల్లోనే మిగిలిపోయింది. పట్టణ రహదారులు చెత్త, బురద, మురుగు నీటితో నిండిపోవడం రోజువారీ దృశ్యమైపోయింది. చెరువును తలపిస్తున్న ఎస్సీ కాలనీ మెయిన్ రోడ్, శిథిలావస్థలో ఉన్న బస్‌స్టాప్, దుర్వాసన వెదజల్లుతున్న మూత్రశాలలు ప్రజల జీవనానికి తంటాలు పెడుతున్నాయి. మెయిన్ రోడ్డుకు నాలుగు దిక్కులా కంకర వేసి రిపేర్ చేస్తామని మూడు నెలలుగా హామీలు ఇస్తున్నా, పనులు ఎక్కడా మొదలుకాలేదు. వర్షం పడితే వాహనదారులు స్కిడ్ అయి గాయాలపాలవుతున్నారు. అంబేద్కర్ బొమ్మ నుండి వెలుగుపల్లి, కోర్టు దారి వరకు రహదారులు పెద్ద గుంతలతో నిండిపోయాయి. "ఇప్పటికైనా రోడ్లను బాగు చేయండి" అని ప్రజలు నాయకులను వేడుకుంటున్నారు.

### శిథిలావస్థలో బస్ స్టాప్

ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన బస్ స్టాప్ భవనం ఇప్పుడు పూర్తిగా శిథిలమైంది. చుట్టూ పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, దుర్వాసనతో ప్రయాణికులు ఆగే పరిస్థితి లేదు. తాగునీరు, వసతి, మరుగుదొడ్లు లేని ఈ ప్రదేశంలో బస్సులు ఆగితేనే ప్రజలకు సౌకర్యం ఉంటుందని గ్రామస్థులు కోరుతున్నారు.

### పారిశుద్ధ్యం దారుణం

ఎంపీడీవో కార్యాలయం చుట్టూ చెత్త, మురుగు నీరు నిల్వవుండటం సర్వసాధారణం. విద్యుత్ దీపాలు పనిచేయడం లేదు. చెత్తను వారానికి ఒక్కసారి మాత్రమే తీసుకెళ్తున్నారు. పంచాయతీ సిబ్బంది "సిబ్బంది తక్కువ" అంటూ తప్పించుకుంటున్నారు.

### త్రాగునీటి సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

త్రాగునీటి సమస్య ఏళ్లుగా కొనసాగుతోంది. ఒకే వాటర్ ప్లాంట్ మూడు సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉంది. ఎన్నికల సమయంలోనే బాగు చేస్తామంటూ మాయమాటలు చెబుతున్నారని ప్రజల ఆరోపణ. కొన్ని వీధుల్లో నల్లాలు ఎండిపోయాయి. మోటార్లు ఆన్ చేసి వదిలేసి నీరు వృథాగా మురుగు కాలువల్లో కలుస్తోంది. కొత్త ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డుపై నీరు నిల్వవుండటంతో నడవడమే కష్టమైంది. ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయపడుతున్నారు. ఎన్నిసార్లు పత్రికల్లో వచ్చినా అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదు. "గ్రామంలో పెద్ద పెద్ద నాయకులు ఉన్నా అభివృద్ధి మాత్రం కనిపించ ట్లేదు. నిధులు వచ్చినా ఎక్కడ ఖర్చు అవుతున్నాయో ఎవరికీ తెలియదు" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ స్టేషన్ నిర్మాణం వంటి ప్రాజెక్టులు ఏళ్లుగా నిలిచిపోయాయి. తుంగతుర్తి ప్రజలు ఇప్పుడు ఒక్కటే ప్రశ్న వేస్తున్నారు. "ఎప్పటివరకు ఇలా కొనసాగుతుంది? మా గ్రామం ఎప్పుడు మారుతుంది?" కొత్త ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ గ్రామ స్థితిని చూసి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# దండారి ఉత్సవాల్లో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్



దీపావళి సందర్భంగా ఆదివాసీలు నిర్వహించుకునే దండారి ముగింపు వేడుకలలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం సాత్నాల మండలం జామిని గ్రామాన్ని ఆయన సందర్శించారు. దీపావళి సందర్భంగా ఆదివాసీలు నిర్వహించుకునే దండారి ముగింపు వేడుకలలో పాల్గొని దండారి శుభాకాంక్షలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓట్లేసిన ఈ గ్రామస్తులను తన కృతజ్ఞతలు తెలిపారు. దండారి అనేది ఆదివాసీలు పట్టే ఒక దీక్షలాంటిదని కఠిన నిమాలతో భక్తి శ్రద్దలతో పది రోజుల పాటు ఆదివాసీలు కలిసికట్టుగా ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. జామిని గ్రామానికి 40 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రెండో విడతలో మరో 40 ఇండ్లు మంజూరయ్యేలా కృసి చేస్తానన్నారు. ఆదివాసీలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానన్నారు. ఆదివాసీలు అందరూ అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ ఏడు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాలయ ఆర్థిక సాయం అందేట్టు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘన నివళ్ళు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్



పోలీస్ అమర వీరులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పితో కలిసి ఘన నీవాళ్ళు అర్పించరు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళ వారం జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా అమర వీరుల సంస్మరణ స్థూపం వద్ద పుష్ప గుచ్చంతో నీవాళ్ళు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్బంగా పోలీసు అమర వీరుల సేవలను స్మరించుకున్నారు.

# 25 లోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో అక్టోబర్ 25లోగా పాల్గొని, తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకునే నాటికి రాష్ట్ర ఆకాంక్షలకు అను గుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని, తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. అక్టోబర్ 25లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామికంగా నిల బెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 డాక్యు మెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై, సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని,ఇందు కొరకు వెబ్ సైట్ ను సంద ర్శించాలని సూచించారు.

# అమరులైన పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

## రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





శాంతిభద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీసులు త్యాగం, సేవ కు నిజమైన ప్రతీకలని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్ళు ఎదుర్కొంటూ ముందుకు వెళ్లే యోధులని, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామ గుండం పోలీస్ కమి షనేంట్ కార్యాలయంలో మంగళ వారం అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, సింగరేణి ఆర్జి వన్ జిఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్ఎఫ్సిఎల్ అధికారులు, ఏసిపి లు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి ఘనంగా నివాళులు అర్పించిన తదనంతరం మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని వారి సేవలను కొనియాడారు. పోలీసు చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పనిచేయాల్సి వుంటుందని సూచించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పోలీస్ త్యాగాలను ఈ నేల ఎప్పటికీ మరువదు

## బాయిజమ్మ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి

## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సాయి భోజన్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయని అమర వీరులు పోలీసులని, శాంతి భద్రతల పరిరక్షణలో వారు ఎంతటి సాహసానికైనా సిద్ధపడే వారు సేవకు నిజమైన ప్రతీకలని, ప్రాణాలు కాపాడే సంరక్షకులని, వారి త్యాగాలను ఈ నేల ఎప్పటికీ మరువద్దని, స్మరించుకుంటుందని సనాతన ధర్మ భాయిజమ్మ సేవా భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి లు తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజారక్షణలో ప్రాణాలు విడిచిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు తెలుపుతూ, పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు, ఆసుపత్రి సిబ్బందికి సాయి భోజన్ (అన్నదానం) అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా జీవిస్తున్నారంటే అనుక్షణం పోలీసులు మనల్ని రక్షిస్తున్నారని ధీమాగా ఉండటమే కారణమని తెలిపారు. వారు లేని సమాజాన్ని ఊహించుకోలేమన్నారు. ప్రజలకు సేవలు అందిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ కుటుంబాలకు అందరూ రుణపడి ఉంటారని తెలిపారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలు ఎక్కడున్నా యోగక్షేమాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975,9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతు రాజుల తిరుపతి, బందెల కిరణ్, సునార్కర్ దేవాజీ, దాగం శ్రీనివాస్, దాతలు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ ను వేధింపులు గురిచేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

## వసతి గృహాల సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించాలి

## టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని లక్షెట్టిపేట్ ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ రాజగోపాల్ ను వేధింపులకు చేసిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు సహకరించాలని కోరుతూ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దుర్గాప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, హాస్టల్ పిల్లల సంక్షేమం కోసం ఖర్చుపెట్టిన బిల్లులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా వ్యక్తిగతంగా అవమానపరుస్తూ, తీవ్రంగా మనోవేదన గురిచేయగా, అధికారుల వేధింపులు తట్టుకోలేక రాజగోపాల్ శనివారం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. దీనిపై వెంటనే విచారణ నిర్వహించి, హాస్టల్ వార్డెన్ రాజగోపాల్ కు న్యాయం చేయాలని, అదేవిధంగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందిస్తూ, పూర్తి విచారణ నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కోశాధికారి ఏ సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, జాయింట్ కార్యదర్శి సురేందర్, పబ్లిక్ కార్యదర్శి యూసుఫ్, రాజేందర్, మంచిర్యాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, అజయ్ ప్రశాంత్, విజయ,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు గంగారం,సుజిత్ రావు, జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు మోహ్సిన్,కార్యవర్గ సభ్యులు ధర్మా నంద్ గౌడ్, కుమార్, సునీత,కిషోర్,సుభద్ర, సుధాలక్ష్మి, జయశంకర్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-10-2025)_times of varha main (13-2).qxd 10/22/2025 6:49 AM Page 5



# టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, జిల్లా సంక్షేమ వసతి గృహ అధికారుల సంఘం నాయకులు మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు మొక్క ను అందించి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినట్లు టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కోశాధికారి ఏ సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, జాయింట్ కార్యదర్శి సురేందర్, పబ్లిక్ కార్యదర్శి యూసుఫ్,రాజేందర్, మంచిర్యాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, అజయ్ ప్రశాంత్, బెల్లంప ల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు గంగారం, సంజీత్ రావు, జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు మోహిస్సిన్, కార్యవర్గ సభ్యులు ధర్మానంద్ గౌడ్, కుమార్, సునీతలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన లక్షెట్టిపేట్ గురుకుల విద్యార్థినీలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా అండర్ – 19 విభాగంలో రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే రమా కళ్యాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 18న నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కుస్తీ పోటీల్లో పాఠశాల విద్యార్థినీలు కే మానస, బి వైష్ణవి, వై అనుజ లు మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అక్టోబర్ 22, 23న హైదరాబాద్ సబ్జిగూడలో గల వీర అభిమన్య వ్యాయామశాల గణపుత్ర సంఘం లో నిర్వ హిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే రమా కళ్యాణి, పీటీ లు డి రమాదేవి, సిహెచ్ మమత, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

# జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా భాగ్యవతి బాధ్యతల స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా డి భాగ్యవతి మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో వ్యాపారులకు దీపావళి శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వ్యాపారులకు బిజెపి నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్, గంగారెడ్డి రోడ్డులో గల ప్రతి షాపుకు వెళ్లి, వ్యాపారులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, నాయకులు దుర్గం అశోక్, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామి రెడ్డి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకటకృష్ణ, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, వైద్య శ్రీధర్, పల్లి రాకేష్, కర్రె లచ్చన్న, బింగి ప్రవీణ్, బోయిని దేవేందర్, ఆకుల నరేందర్ కాశెట్టి నాగేశ్వర్ రావు, చిరంజీవి, తరుణ్ లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యోగా పోటీల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభకు కనబరిచి, పలు బహుమతులు గెలుపు పొందడంతో పాటు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్మిన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల ఇంధనపల్లి లో నిర్వహించిన అండర్ 14, 17 బాలబాలికల యోగా జిల్లా ఎంపిక పోటీల్లో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు పాల్గొని, మంచి ప్రతిభను కనబరిచారని తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష యోగా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పాఠశాల విద్యార్థి బి అక్షయ అండర్ 17 ఆర్టిస్ట్ సింగిల్ విభాగంలో ప్రథమ స్థానం, ట్రెడిషనల్ విభాగంలో ప్రథమ స్థానం పొందగా, బి సాయి అండర్ 14 ఆర్టిస్ట్ సింగిల్ విభాగంలో ప్రథమ స్థానం, ట్రెడిషనల్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా, టి అభిజ్ఞ అండర్ 14 ఆర్టిస్ట్ పెయిర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని తెలిపారు. జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, యోగా కోచ్ సమీక్ష అకాడమీ చైర్ పర్సన్ ఈ మెర్సీ రాణి లను పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్మిన్,ఉపాధ్యా

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు పాత రాజేశ్వరి బాలకృష్ణ వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూలవినట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి, అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మహిళలచే సామూహికంగా కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చేపట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నప్రసాదం వితరణ దాతకు పూలమాల, జ్ఞాపికా,శాలులతో ఘనంగా సన్మానించారు. విశ్వపాలని జగన్మాత ఆశీస్సులు వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని మనసారా అమ్మవారిని వేడుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ, భజన చేపట్టి,భక్తులకు అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేష్ తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు కాలనీవాసులు మహిళలు అమ్మవారి భక్తులు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే

## బిక్కనూర్ పి హెచ్ సి పరిధిలో అవగాహన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్



ప్రపంచవ్యాప్తంగా అయోడిన్ లోపం రుగ్మతలపై అవగాహన కల్పించే లక్ష్యంతో గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే (అక్టోబర్ 21) సందర్భంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి ఎచ్ సి) భిక్కనూర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృతమైన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగాయి, ఇందులో అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యలు ప్రధానంగా చర్చించబడ్డాయి.అయోడిన్ లోపం ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రజారోగ్య సమస్యగా మారింది. ఇది థైరాయిడ్ గ్రంథి సమస్యలు, మానసిక వికాస లోపాలు రుగ్మతలకు దారితీస్తుంది. భారతదేశంలోనూ ఈ సమస్య ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భిక్కనూర్ పి ఎచ్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులు స్థానికులకు అయోడిన్ యుక్త ఉప్పు వినియోగం, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి సూచనలు ఇచ్చారు.సదస్సుల్లో గ్రామస్థులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది పోస్టర్లు, పాంప్లెట్లు, చర్చల ద్వారా అవగాహన కల్పించారు. "అయోడిన్ లోపం నివారణకు అవగాహనే ముఖ్యమైనది" అని పి ఎచ్ సి అధికారి డాక్టర్,దివ్య తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ఆరోగ్య విత్త నాధికారి వెంకట రమణ, ప్రశాంత్, రజిత పాల్గొన్నారు ఈ కార్యక్రమాలు వారం రోజుల పాటు కొనసాగుతాయి అని తెలిపారు.ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాలు అయోడిన్ లోపం నిర్మూలనకు దోహదపడుతాయి. బిక్కనూర్ ప్రాంతంలో ఈ చొరవ స్థానిక సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు


## ఆకట్టుకున్న నరకాసుర వధ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మందమర్రి రూరల్:-









దీపావళి పండుగ వేడుకలు పట్టణంలో,మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరూ సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్క రించుకొని తమ ఇంటి ఆవరణలో గుమ్మాలకు మామిడి తోరణాలు, పూలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి,మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి,అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజలు కేదారేశ్వర వ్రతాలు నిర్వహించారు.వర్తక వాణిజ్య కేంద్రాలు,వివిధ పరిశ్రమల్లో, గృహాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహించి, టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. విద్యుత్తు దీపాలతో, టపాసుల మోతలతో పట్టణంలో దీపావళి పండుగ వేడుకలు అత్యంత ఆహ్లాదకరంగా జరిగాయి. పెరిగిన ధరలను సైతం లెక్క చేయకుండా ప్రజలు టపాసులు కొనుగోలు చేసి పండుగ వేడుకల్లో పాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం తో పాటు జాతీయ రహదారిని ఆనుకొని పలు తాత్కాలిక టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయగా, ప్రజలు టపాసులు కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. మండలంలోని బొక్కల గుట్ట వద్ద గల కేకే ఫైర్ వర్క్స్ లో టపాసులు కొనుగోలు చేయడానికి ప్రజలు భారీ ఎత్తున గుమ్మిగూడారు.

## ఆకట్టుకున్న నరకాసుర వధ

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకొని పట్టణంలో నరకాసుర వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని వన దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నరకాసుర వధ వేడుకలు వైభవంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి ఆలయం ఆవరణలో ప్రతిష్టించిన నరకాసురునికి ఆలయ కమిటీ సభ్యులు టపాసులతో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,పట్టణంలో తొలిసారిగా నరకాసుర వధ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత గొప్పగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పట్టణంలో ఏర్పాటు చేసిన నరకాసుర వధ కార్య క్రమాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తిలకించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహంలో దీపావళి సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్



బిక్కనూర్,లోని బాలుర వసతి గృహంలో దీపావళి పండుగ సందర్భంగా ఘనంగా సంబరాలు జరిగాయి. ఈ వేడుకలు వసతి గృహంలోని విద్యార్థులకు ఆనందం, సాంస్కృతిక స్ఫూర్తిని అందించాయి. దీపాల వెలుగులో, సంగీతం, నృత్యం, సాంప్రదాయ తీపి పదార్థాలతో ఈ కార్యక్రమం హృదయాలను ఆకర్షించింది. వసతి గృహం ఆవరణను రంగు రంగుల దీపాలు, రంగోలీలతో అలంకరించారు. విద్యార్థులు తమ చేతులతో దీపాలను వెలిగించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో భాగంగా దీపావళి ప్రాముఖ్యత, సాంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించేందుకు ఒక చిన్న అవగాహన సదస్సు కూడా జరిగింది.స్థానిక సామాజిక సేవకులు, వసతి గృహ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు స్వీట్లు పంచుకొన్నారు. "ఈ పిల్లల మొహాల్లో చిరస్థాయిగా నవ్వులు చూడటం మాకు ఆనందాన్నిచ్చింది," అని వసతి గృహ నిర్వాహకురాలు సునీత తెలిపారు.దీపావళి సందర్భంగా జరిగిన ఈ సంబరాలు విద్యార్థుల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. "ఈ రోజు మేము కలిసి పండుగ జరుపుకున్నాం, ఇది మా జీవితంలో మరపురాని క్షణం," అని ఒక విద్యార్థి తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు.ఈ దీపావళి వేడుకలు బాలుర వసతి గృహంలోని పిల్లలకు కేవలం పండుగ సంబరాలను మాత్రమే కాక, ప్రేమ, సహకారం, సాంస్కృతిక విలువలను కూడా అందించాయి. ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# హైదరాబాదులోని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో దీపావళి పండుగ సంబరాలు....



టైమ్స్ ఆఫ్ వార్త ః బాన్సువాడ:

దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలోసతీమణి పుష్ప , కుమారులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, కోడలు సోని రెడ్డి, మనుమళ్ళు రిషిక్ రెడ్డి, రుషాంక్ రెడ్డి లతో కలిసి బాణాసంచా కాల్చుతూ దీపావళి వేడుకలలో పాల్గొన్న పోచారం.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
22-10-2025



# “పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి”

**సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్, సీ.పీ**

**విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్ ఐ.జీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ.., అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ.జీ, కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. విరామం లేకుండా అనునిత్యం, ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే సాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ.. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుంచి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఏసీపీలు, సీఐలు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాల వ్యాపారస్తుల మధ్య కోల్డ్ వార్...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో పాల వ్యాపారస్ల మధ్య కోల్డ్ వార్ మొదలైంది, ఈ మధ్యకాలంలో ఓ పాల వ్యాపారస్తులు కేవలం సాయంత్రం పూట రూ.65లకే లీటర్ పాలు విక్రయాలు చేస్తున్నారు. అయితే మిగతా పాల వ్యాపారస్లు మొత్తం 80 రూపాయలు ఫర్ లీటర్ విక్రాలు చేస్తున్నారు, అయితే నూతనంగా ఏదైతే పాల వ్యాపారస్తులు ప్రారంభించారు. అందులో రూ.65కు లీటర్ అమ్మడం వల్ల మిగతా పాల వ్యాపారస్తుల వ్యాపారం దెబ్బతింటుందని రైతులు కూడా వచ్చి అదేవిధంగా వినియోగదారులు వచ్చి ఇబ్బంది పాలు చేస్తున్నారని కోణంలో మిగతా వ్యాపారస్తులంతా కలిసి ఏదైతే కొత్తగా ఏర్పాటు చేసిన పాల వ్యాపారస్తుని కి నిర్వాక్కుని వద్ద కు దిగినట్టు బయట పుకార్లు షికార్లు అవుతున్నాయి. రూ.65ల పాల లీటర్ ధర రుద్రూర్ లో హార్ట్ టాపిక్ గా మారింది. వారసులు రైతులు వద్ద రూ.65ల నుంచి 60 రూపాయలకు లీటర్ కొనుగోలు చేసి అదే పాలను వినియోగదారులకు 80 రూపాయలకు విక్రయిస్తున్నట్టు సమాచారం.

## పండుగ పూట విషాదం.. వృద్ధురాలి దారుణ హత్య...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజవర్గంలో పండుగ పూట నస్రుల్లాబాద్ మండలంలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. ఈ ఘటన సోమ వారం సాయంత్రం చోటు చేసుకుంది. నస్రుల్లాబాద్ ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంకోల్ తండాలో దీపావళి పండుగ సందర్భంగా గుగులోత్ రాదిబాయి (65) పూజ చేస్తోంది. అయితే అదే గ్రామానికి చెందిన మెగావత్ సవాయిసింగ్ రాదిబాయి ఇంట్లోకి ప్రవేశించాడు. వెనుక నుంచి ఆమెపై గొడ్డలితో దాడి చేశాడు. అనంతరం చున్నీతో మెడకు ఉరివేసి ఆమెను హత్యచేశాడు. అనంతరం ఆమెపై ఉన్నఆభరణాలనుతీసుకున్నాడు. ఆ సమయంలో అడ్డుకోవడానికి యత్నించిన వారిపై కూడా దాడి చేసి ఆభరణాలతోపారిపోయాడు. సమాచారం అందుకున్న బాన్సువాడసీఐ తిరుపతయ్య , ఎస్సై రాఘ వేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరి శీలించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ హత్య నిందితుడు మృతి

**ఎడపల్లిలో బీజేపీ శ్రేణుల సంబరాలు...**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడు రియాజ్ మృతి చెందిన నేపథ్యంలో ఈరోజు ఎడపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ... ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం సరైనదేనని పేర్కొన్నారు.సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేసే పోలీసులకు రక్షణ ఉండాలని ఆయన అన్నారు.నిందితుడి మృతి పట్ల బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు మోస్రా సాయికుమార్, నాయకులు శివ చైతన్య,కంజరి అభినవ్, తడుగం నవీన్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నిషాంత్ యాదవ్, కట్కంసుధాకర్, హిందూ వాహిని జిల్లా కార్యదర్శి రఘు, రోహిత్, హర్ష,సాయి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

ప్రగతి భవన్ లొ డిప్యూటీ సీఎం ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు.చింతకాని గ్రామంలో ఉన్న సమస్యలు మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.చింతకాని గ్రామం లొ దూరంగా ఉన్న గృహల కు స్మశాన వాటిక వరకు విద్యుత్తు లైను మంజూరు కొరకు,చింతకాని నల్ల చెరువు పెద్ద తూము మరమ్మతులు, అలాగే పెద్ద తూము కాలువ పాడై పోయి చివరి ఆయకట్టు కు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి వివరించి చింతకాని నల్ల చెరువు పెద్ద తూము కాలువ ను కాంక్రిట్ కాలువ నిర్మించాలని ఇతర అభివృద్ధి కార్యక్రమలకు నిధులను మంజూరు చేయాలనీ కోరటం జరిగింది.

## ఏకగ్రీవంగా బాన్సువాడ టపాకాయల దుకాణ కమిటీ...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణ టపాకాయల దుకాణ సముదాయాల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ కోట దుర్గమ్మ టపాకాయల అసోసియేషన్ బాన్సువాడ కమిటీ అధ్యక్షుడిగా బసోల్ల సాయిలు, ఉపాధ్యక్షుడిగా మెరుపుల సాయి తేజ గౌడ్, తొడుపునూరి సతీష్, సెక్రెటరీ రుద్రంగి గంగాధర్, కోశాధికారి బర్ల సుధాకర్, ముఖ్య సలహాదారులు గా రాహుల్ రాథోడ్ , ఉప్పరి లింగం సలహాదారులు సాయికృష్ణ కులకర్ణి, గౌరవ అధ్యక్షులు అందే రమేష్ ఏకగ్రీవంగా నియమియాకమయ్యారు..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షేక్ పేట్ డివిజన్ పరిధిలో బూత్ కమిటీ మీటింగ్స్ లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకట స్వామి, ఉప ఎన్నిక షేక్పేట్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ప్రచారం,గెలుపుకోసంఅనుసరించాలిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 బూత్ లకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అన్నదాతకు కష్టం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాలు రైతులకు తీరని నష్టం మిగులుస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలు తడిసి రైతుల కష్టాలు మరింత పెరిగాయి. బాన్సువాడ నియోజకవర్గంలో సోమ, మంగళవారాల్లో కురిసిన అకాల వర్షం వల్ల రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది.

**బీర్కూరు మండలంలో..**

బీర్కూరు మండలం బరంగెడ్గి శివారు ప్రాంతాల్లో రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వర్షం నీటిలో తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం ఆగిన వెంటనే ధాన్యం మళ్లీ ఆరబెట్టేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షంతో నీటిపాలవుతుందేమోననే భయంతో రైతులు రాత్రింబవళ్లు జాగరణ చేస్తున్నారు. మరి కొంతమంది రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని ఆదేశం**

**పెగడాపల్లి, సాలంపాడ్ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బోధన్ మండలం పెగడాపల్లి, సాలురా మండలం సాలంపాడ్ క్యాంప్ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఆరా తీశారు. కౌలు రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్ స్పష్టమైన సూచనలు చేశారు. పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, క్రాప్ బుకింగ్ డేటాలో కౌలు రైతుల పేర్లు లేని పక్షంలో వారు వరి పంట సాగు చేశారా లేదా అన్నది వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ధృవీకరణ పత్రం అందించాలని, రైతుల వివరాలలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని కూడా సరిచేయాలని ఆదేశించారు. వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని, సత్వరమే ట్రక్ షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కాగా, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలనైనా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ రైతులకు తెలిపారు. గత సీజన్ లో 600 కేంద్రాలు ఉండగా, ఈసారి 670 కేంద్రాలు నెలకొల్పుతున్నామని, అవసరమైన చోట అదనంగా కూడా కేంద్రాలను అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, తహసీల్దార్ విఠల్, ఏ.ఓ సంతోష్, స్థానిక అధికారులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పోలీసు సేవలు మరువలేనివి

- కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణత్యాగం వెనకట్టలేనిది
- విధి నిర్వహణలో త్యాగం చేసిన వారికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేస్తున్న ప్రజా ప్రభుత్వం
- దొంగ రియాజ్ ను పట్టుకోడానికి సహకరించిన ఆసిఫ్ కు హెూంగార్డ్ ఉద్యోగం ఇవ్వాలని డీజీపీని కోరిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- పోలీస్ అమరవీరుల ప్రతి కుటుంబానికి రూరల్ నియోజకవర్గంలో 200 గజాలు స్థలం ఇప్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పోలీసు అంటే సమాజంకి ఒక నమ్మకం, భరోసా, విధి నిర్వహణలో ఒక్కసారి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చిన వెనుకడుగు వేయరని, నెత్తురు చిందిస్తున్న మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులుఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి మాట్లాడుతూ పోలీసు సేవలు మరువలేనివని అన్నారు. ఇటీవల సిసిఎఫ్ కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలకు తెగించి రియాజ్ అనే దొంగను పట్టుకోవడంతో రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్ పై దాడి చేసి చంపడం జరిగిందని, ప్రమోద్ ప్రాణాలు తెగించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అప్రమత్తమై 48 గంటల్లో దొంగ రియాజ్ ను పట్టుకోవడం జరిగిందని అన్నారు. దొంగను పట్టుకోడానికి సహకరించి ఆసిఫ్ కు తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డుగా ఆసిఫ్ కు ఉద్యోగం ఇవ్వాలని డిజిపి శివధర్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కోరారు. ఈ విషయంపై డిజిపి శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి హెూంగార్డ్ ఉద్యోగాం ఇస్తామని హామీ ఇచ్చారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవి విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, అందులో భాగంగా పోలీస్ పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచి రేవులలో "యంగ్ ఇండియా పోలీసులు స్కూల్" ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. పడకల్, కోరట్ పల్లి గ్రామాల్లో జరిగిన మావోయిస్టు ఎన్కౌంటర్ లల్లో అమరవీరులైన పోలీసు కుటుంబాలకు, వివిధ విధి నిర్వహణలో అమరులైన 19 పోలీస్ కుటుంబాలకు 200 గజాల స్థలం కావాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డికి కోరడంతో, సానుకూలంగా స్పందించి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఇందల్వాయి టోల్ గేట్ సమీపంలో అమరవీరులైన పోలీస్ కుటుంబాలకు భూమిని కేటాయించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో స్థల పట్టాలను అందజేయడం జరిగిందన్నారు. అమరుల పోలీస్ కుటుంబాలకు స్థల పట్టాలు అందజేస్తూ, గిఫ్ట్ బాక్స్ లో అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, అడిషనల్ డీజీపీ ఇంటలిజెన్స్ విజయ్ కుమార్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిజామాబాద్ సిపి సాయి చైతన్య, కుటుంబాలు, పోలీస్ సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో దీపావళి సంబరాలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దీపావళి పండుగను సోమవారం ప్రజలు అత్యంత ఘనంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.నరకచతుర్దశి సందర్భంగా వచ్చే ఈ దీపావళి, తమ ఇళ్లల్లో, జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ మండల ప్రజలు ఆనందోత్సవాలలో మునిగితేలారు. పండుగ సందర్భంగా ప్రజలు ఉదయాన్నే లేచి, సమీపంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఈ రోజు నూతన అల్లు ళ్లను అత్తగారింటికి ఆహ్వానించి,వారికి దీపావళి కానుకలు సమర్పించడం సంప్రదాయంగా కనిపించింది.అనంతరం,ప్రజలు తమ తమ ఇళ్లల్లో, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో,అలాగే కార్యాలయాల్లో లక్ష్మి పూజలు నిర్వహించి, సంపద, శ్రేయస్సు కోసం అమ్మవారిని వేడుకున్నారు. పలు కుటుంబాల్లో దీపావళి పండుగ సందర్భంగా ఎంతో పవిత్రమైన నోము పండుగను కూడా నిర్వహించారు.కుటుంబ సభ్యులు, కొత్త అల్లుళ్లు, కోడళ్లు, బంధువుల మధ్య ఈ దీపావళి వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ,రాత్రి వేళల్లో టపాసుల చప్పుళ్లు మండలం అంతటా మారుమోగాయి.ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సముదాయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, దీపాలతో అలంకరించి,దీపకాంతులతో దీపావళికి శోభను తీసుకొచ్చారు.మండల ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఈ కాంతుల పండుగను ఘనంగా పూర్తి చేసుకున్నారు.

## బస్సును ఢీకొట్టిన లారీ.. ప్రయాణికులకు తప్పిన ప్రమాదం...





**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం, జాన్కంపేట్ శివారులో సోమవారం రాత్రి ఒక పెను ప్రమాదం తృటిలో తప్పింది.అతివేగం, నిర్లక్ష్యంతో కారును ఓవర్‌టేక్ చేయబోయిన ఓ లారీ,ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది.ఈ ఘటన జాన్కంపేట్ సమీపంలోని అశోక్ సాగర్ చెరువు కట్టపై చోటుచేసుకుంది. బోధన్ నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 25 యూ 7677 నెంబర్ గల లారీ, నిజామాబాద్ నుండి బోధన్ వైపు వస్తున్న బోధన్ డిపోకు చెందిన టిఎస్ 16 జడ్ 0093 నెంబర్ గల ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ ప్రయత్నంలో ఢీకొట్టింది. లారీ ఢీకొట్టడంతో బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లే ప్రమాదంలో పడింది. అయితే, బస్సు అదుపుతప్పి పక్కనే ఉన్న ఓ చెట్టును ఢీకొట్టడంతో ఒక్కసారిగా ఆగిపోయింది.దీనివల్ల బస్సు చెరువులోకి పడకుండా ఆగిపోవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ప్రమాదం నుండి బయటపడిన ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి, తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాలను నియంత్రించారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో ప్రయాణికులకు పాక్షిక గాయాలయ్యాయి.

## ప్రపంచ చెస్ బాక్సింగ్ క్రీడాకారిణి తక్కడ్ పల్లి ప్రతిభకు ప్రముఖుల సన్మానం..

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే మరిన్ని బంగారు పతకాలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ప్రజ్ఞ భారతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో లో భారత మాజీ ఉప రాష్ట్రపతిహెూవెంకయ్య నాయుడు , ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ , ప్రతిభ తక్కడ్ పల్లి గ్రామీణ ప్రాంతం నుంచిహెూటువంటి సౌకర్యాలు లేనిహెూంతం నుంచి వచ్చి స్పోర్ట్స్ లో అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక పతకాలు సాధించి బ్రేక్‌హెూయ లేనిహెూ రికార్డు సృష్టించినందుకు , గ్రామీణ ప్రాంతాల్లోని వేల విద్యార్థులకుహెూస్వీయ రక్షణ కోర్సు ఉచితంగా తర్ఫీదు ఇచ్చినందుకు గాను ,హెూతెలంగాణ మహిళా పోలీసులకు తర్ఫీదు ఇచ్చినందుకు గాను సన్మానించారు.హెూ మాజీహెూ సిబిఐ డైరెక్టర్ .లక్ష్మీనారాయణహెూ ప్రతిభ తక్కడ్పల్లిప్రత్యేకంగాప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రపంచ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన మొదటి క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ. తనకు కేంద్ర ,ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే ప్రపంచ స్థాయిలో మరిన్ని బంగారు పతకాలు సాధిస్తానని చెస్ బాక్సింగ్ ప్రపంచ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ వెల్లడించారు.

## పత్తి పంటలను పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు



### స్వర్ణ విజయ చంద్ర

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో మంగళవారం పత్తి పంటలను పరిశీలించిన స్వర్ణ విజయ్ చంద్ర అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరు ఈ సీసన్ నుంచి పత్తిని సీసిఐ కేంద్రాలలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలి.ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోని, జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలి అని తెలిపారు. కావున పత్తి పంట వేసుకున్న రైతులందరు మీ మీ సంబంధిత ఏఈవోలు దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైటులో మీ యొక్క మైబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యెడల మీ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి. మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం కుదరదు కాబట్టి పత్తి రైతులందరు ఇది గమనించి మీ మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్, బ్రాహ్మణపల్లి సహకార సంఘం అధ్యక్షులు ఏనుగు నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## ఇష్టబంతిలో పెంట్యాల, మంకెన

**టైమ్స్ ఆఫ్ వార్తా - చింతకాని**

పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ మాతృమూర్తి ఇటీవల మృతిచెందటంతో మంగళవారం వారి స్వగ్రామం కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామంలో నిర్వహించిన ఇష్టబంతిలో పాల్గొని నివాళులర్పించిన ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్ పెంట్యాల పుల్లయ్య, నేరడ మాజీ సర్పంచ్ మంకెన రమేష్ , బీఆర్ఎస్ మండల నాయకులు గడ్డం శ్రీను.



## అమరవీరులకు నివాళులర్పించిన చింతకాని పోలీస్ సిబ్బంది





**టైమ్స్ ఆఫ్ వార్తా - చింతకాని**

చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసంవిధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను తలుస్తూపోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవసందర్భంగా అమరవీరులకు ఘన నివాళు లర్పించిన చింతకాని పోలీస్ సిబ్బంది.

## లేగ దూడల సంరక్షణతోనే పశుగణాభివృద్ధికి తోడ్పాటు

### పశువైద్యాధికారి డాక్టర్ వై.అన్వేష

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని ఆళ్ల పాడు లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలు పశువైద్యధికారి డాక్టర్ వై. అన్వేష్ ఆధ్వర్యంలో టీకాలు ప్రారంభించినారు ఈ సందర్భంగా వైద్యులు పశు పోషకులకు లేగ దూడల పెంపకంలో అత్యంత జాగ్రత్త మెలకువలు పాటించాలని తెలిపారు పుట్టిన లేగ దూడలకు ముర్రుపాలు అత్యంత పోషకాలు కలిగి శక్తినిచ్చి దూడ ఎదుగుదలకు సంపూర్ణ పోషణ మరియు జీర్ణ ప్రక్రియకు దోహదపడతాయని మరియు మరణాల శాతాన్ని తగ్గించవచ్చని లేనిచో మురుపాలు లోపం వలన దూడలు నీరసించి శక్తిహీన కోల్పోయి డిహైడ్రేషన్ బాధపడి చనిపోతాయని తెలిపారు లేగ దూడల సంరక్షణతోనే పశు గణాంకాభివృద్ధికి తోడ్పడుతుందని "నేటి లేగ దూడలే - రేపటి కామదేనువులని" ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోపాల్ మిత్రులు పాల్గొన్నారు.

## జి జి కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రంజిత రాసిన 3 కొత్త పుస్తకాల ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ కె. రంజిత రాసిన 1. మానవ వనరుల నిర్వహణ", 2."మార్కెటింగ్ ప్రాథమిక అంశాలు" 3."నిజామాబాద్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్-అకౌంటింగ్ విధానాలు, పద్ధతులు" అనే పరిశోధన గ్రంథం మూడు కొత్త పుస్తకాలను ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన పరిశోధన గ్రంథం అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు, విద్యార్థులకు ఇటీవల మారిన సిలబస్ అనుగుణంగా పాఠ్య పుస్తకాలు రచించడం వారి ప్రతిభను తెలియజేస్తుందని డాక్టర్ రంజితను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం మాట్లాడుతూ రచయిత డాక్టర్ కె. రంజిత వాణిజ్య శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, బిబిఎ విభాగాధిపతిగా 22 సంవత్సరాల బోధనా అనుభవంతో సేవలు అందిస్తున్నారని, 35 జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పత్రాలను సమర్పించారని "ఇ-కామర్స్ సేవలను మెరుగుపరచడానికి ఆటోమేటెడ్ కస్టమర్ ఫీడ్‌బ్యాక్ విశ్లేషణ", "సమగ్ర రియల్-టైమ్ ఎకనామిక్ డేటా విశ్లేషణ విజువలైజేషన్ ప్లాట్‌ఫామ్" వంటి శీర్షికలతో ఆవిష్కరణల కోసం రెండు పేటెంట్లను కూడా దాఖలు చేశారని అన్నారు. కామర్స్ విభాగం అధిపతి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ కోఆర్డినేటర్‌గా సేవలందిస్తున్నారని,వివిధపోటీ పరీక్షలకు కోచింగ్‌కు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ రాజేష్, పి.ఆర్.ఓ. దండుస్వామి, అధ్యాపకులు వినయ్ కుమార్, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, రామకృష్ణ, రాహుల్, బాలామణి, సుమన్, రజిత, శ్రీనివాస్, సంతోష్ కుమార్, నవీన, ప్రియాంక, ఏ.ఓ. రామ్ కిషన్, సూరిండెంట్ ఉదయ భాస్కర్, కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
22-10-2025


# "ధైర్యంగా ఉండండి.. అండగా నిలుస్తాం"

- రాష్ట్ర డీ.జీ.పీ బి. శివధర్ రెడ్డి
- కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీ.జీ.పీ
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత
- పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పీ





**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి. శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**



కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా - ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచించే వేడుక అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో, ప్రతి హృదయాన్ని ఆశతో నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. వ్యాపారాభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజల సంక్షేమం ఈ పండుగతో మరింతగా వృద్ధి చెందాలని తెలిపారు. అలాగే, శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో వెలిగించిన దీపాలతో ప్రారంభమైన ఈ పండుగ చెడుపై మంచి గెలుపు అనే సందేశాన్ని ఈ పండుగ తరతరాలుగా మనకు అందిస్తుందన్నారు.

# ఆసిఫ్‌కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్**

అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం





పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## ఏఆర్‌పీ క్యాంప్ శివారులో ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్...

### రూ.10,550 నగదు స్వాధీనం...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు మెరుపుదాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి రూ. 10,550 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై ముత్యాల రమ తెలిపిన వివరాల ప్రకారం,ఏఆర్‌పీ క్యాంప్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు మంగళవారం పోలీసులు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారి వద్ద నుండి మొత్తం 10,550 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రమ మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించేవారిపై, అలాగే దీపావళి పండుగ సందర్భంగా పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జీవన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నిజామాబాద్ జిల్లా ప్రజలకు, ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలందరికీ భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ... జ్ఞానానికి, సంపదకు ప్రతీక అయిన దీపావళి పండుగ రోజున, ప్రతి ఇంట్లోనూ సంతోషం, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకుంటున్నాను ఉన్నారు. చీకటిని పారద్రోలి, వెలుగును నింపే ఈ పండుగ మన జీవితాల్లో కొత్త కాంతులను, ఆనందాన్ని తీసుకురావాలన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు, ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు." ఈ పండుగను ప్రజలందరూ సురక్షితంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్‌లో నిజామాబాదుకు రన్నర్ అప్ ట్రోఫీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా జట్టుకు రన్నర్ అప్ ట్రోఫీ దక్కింది. మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాలికల వాలీబాల్ క్రీడోత్సవాలలో నిజామాబాద్ బాలికల జట్టు సెమీఫైనల్ లో ఖమ్మం జిల్లా జట్టుపై 2 - 0 తో గెలుపొంది ఫైనల్ లో ప్రవేశించి మహబూబ్నగర్ తో తలపడి పోరాడి ఓటమి చెందిన నిజామాబాద్ కు రన్నర్ ఆఫ్ ట్రోఫీని ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, విశిష్ట అతిథిగా విచ్చేసిన స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాకు కోచ్, మేనేజర్ గా వ్యవహరించిన బాలయ్యకు, శ్రీనివాస్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## రెంజల్ మండలంలో 19మంది పేకాటరాయుళ్ల అరెస్ట్...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**

దీపావళి పండుగ పురస్కరించుకొని పేకాట ఆడుతున్న స్థావరంపై రెంజల్ పోలీసులు మెరుపుదాడి చేసి 19 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు.రెంజల్ మండలంలోని దూపల్లి, కూనపల్లి,రెంజల్ పేపర్ మిల్ గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు సోమవారం రాత్రి ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దాడిని నిర్వహించారు.ఈ దాడిలో 19మందిని పట్టుకొన్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ. 16,710 నగదును స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి, నేడు వారిని బోధన్ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించేవారిపైనా, అలాగే పండుగ సందర్భంగా పేకాట ఆడేవారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

### కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి పిలుపు

### ఈనెల 25 తో ముగియనున్న సర్వే




**టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా అన్ని వర్గాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేస్తున్నారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## కృష్ణయ్యను కలిసిన బీసీ చైర్మన్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ మంగళవారం కలిశారు. హైదరాబాద్ లోని నల్లకుంటలోగల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి, నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ పక్షాన సన్మానించారు. ఈ నెల 18న నిర్వహించిన తెలంగాణ బంద్ విజయవంతం విషయమై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. భవిష్యత్తులో చేపట్టబోయే బీసీ ఉద్యమ కార్యాచరణను వివరించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం కోసం జరుగుతున్న రిజర్వేషన్ల పోరాటంలో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉందని, అఖిలపక్ష పార్టీల, ప్రజా, బీసీ, కుల, ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతుతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు బీసీ బంద్ లో పాల్గొన్నారని, రాష్టానికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. నిజామాబాద్ బీసీ జేఏసీ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కృష్ణయ్య, రాబోయే ఉద్యమ రోజుల్లో నిజామాబాద్ వస్తానని, అక్కడే నిరసనల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కార్యదర్శి సుభాష్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
22-10-2025



# జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

మెదక్ జిల్లా రేగోడు మండలం రైతు వేదికలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన , జిల్లా వ్యవసాయ అధికారి రైతులు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూదేశీయంగా తినదగిన నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారాఅధిక దిగుబడి సాధించడమే కాకుండా ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు. ప్రతి రైతు ఈ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సాగు చేసి స్థానిక స్థాయిలో విత్తన ఉత్పత్తిని పెంచడం ద్వారా స్థానిక సాధికారత సాధించవచ్చు అని తెలిపారు. దేశీయంగా తినదగిన నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలని తెలిపారు.జాతీయ నూనె గింజల" అనేది భారత ప్రభుత్వం చేపట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ సీడ్స్ (NMEO–నూనె గింజలు) పథకాన్ని సూచిస్తుంది తెలిపారు.. దీని కింద, రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీపై మేలిమిరకం విత్తనాలు అందించి నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఆయా ప్రతిపాదనలపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన అన్నిరకాల సహాయాన్ని జిల్లా యంత్రాంగం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.రేగోడు మండలంలో గోజువాడ గ్రామంలో 1.24 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు 93 శాతం సబ్సిడీతో, 4 క్వింటాళ్ల శనగ 50 శాతం సబ్సిడీ ఉందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పలు విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎంపిక చేసిన మండలాల్లో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో సు మారు 1500 హెక్టార్లలో వేరుశనగ సాగును ప్రో త్సహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా, ఉత్పాదకత పెంపునకు శిక్షణా కార్యక్రమాలు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతు పొలంబడులను నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే బిందు సేద్యం ఏర్పాటు కో సం ఉద్యానవన శాఖ సహకారం అవసరమని అన్నారు. పంట విత్తనం దశ నుండి పంట కోత వరకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ వంటి సాంకేతిక అంశాలపై రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సాంకేతిక సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు

## పోలీస్ అమరవీరుల దినం..
## జిల్లా కలెక్టర్ నివాళులు



**టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినం (ఫ్లాగ్ డే) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్, ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక స్థూపానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మారుమూల ప్రాంతాలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం. వారు ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వానికి వంతెనగా పనిచేస్తున్నారు అని అన్నారు.మెదక్ జిల్లా 20 సంవత్సరాల క్రితం మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉన్నప్పుడు, 14 మంది ధైర్యవంతులైన పోలీసులు తమ ప్రాణాలను అర్పించి, ప్రజలు భయభ్రాంతులేని జీవితం గడపడానికి మార్గం సుగమం చేశారని గుర్తుచేశారు.అదేవిధంగా, భారతదేశంలో మావోయిస్టులను, రౌడీ మూకలను అసాంఘిక శక్తులను అణచివేయగల శక్తి ఒక్క పోలీసులకే మాత్రమే ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, వారు చూపించిన త్యాగ మార్గంలో మనం నడవాలని కలెక్టర్ పేర్కొన్నారు.అమరవీరుల కుటుంబాలను కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటుందని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ 191 మంది పేర్లను చదివి నివాళ్లుర్పించారు. అనంతరం విధి నిర్వహణ లో మరణించిన తన బ్యాచ్ కు చెందిన మరియు తనతోపాటు విధులు నిర్వహించిన సహచరులను, సిబ్బందిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్, మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ , తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్. సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు ఏఆర్ డియస్పి రంగా నాయక్. సీఐలు. మహేష్. వెంకట రాజా గౌడ్ . సందీప్ రెడ్డి రేణుక రెడ్డి . మధు సుధన్ గౌడ్, జర్జ్, శైలందర్ , రామకృష్ణ, ఎసై లు సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలలో పోలీస్ కీలకం

### అమరవీరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం చేసిన కలెక్టర్

### పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి**



పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ మెదక్ పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అమరుల కుటుంబ సభ్యులతో అల్పాహారం తిన్నారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. మారుమూల, కూ..గ్రామానికి వెళ్లి అధికారులు సేవచేయడం ,ప్రజలు ఏలాంటి భయాందోళనకు గురి కాకుండా నివసించడం పోలీసు గొప్పతనం అన్నారు.హైదరాబాద్కు దగ్గరలో ఉన్న మెదక్ జిల్లాలో కూడా గత 20 సంవత్సరాలలో అసాంఘిక కారణాలవల్ల చాలామంది పోలీసులు చనిపోవడం బాధాకరమన్నారు. పోలీసు వారికి ప్రజలు, ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు మరువలేనివని , వారి చూపించిన ఆశయాల కొనసాగింపే వారికి నిజమైన నివాళి అని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చాలా గొప్పవి అని, ప్రతి సంవత్సరం అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ధైర్యసహసాలతో పోలీసు డిపార్ట్మెంట్ మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల కేంద్రంలో
## ఉచిత వైద్య శిబిరం..

### కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

లీలా గ్రూప్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఉదయం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. 2,3,4,5, వార్డు ప్రజలు ఇష్ట శిబిరంలో తమ ఆరోగ్యాలను చూపించుకోవాలని మందులను గోలీలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో మూడు విడుదలుగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిజాంపేట గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా మన్నారు.

## డిసెంబర్ 26న జరిగే మహా ప్రదర్శన
## భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**




భారత గడ్డపై సిపిఐ పార్టీ వందేళ్ళ(100) పండుగా సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే మహా ప్రదర్శిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి . చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ రాయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,మండల నాయకులు పదిలం వెంకటనరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, షేక్ జాన్, కొమ్ము ఫిలిప్స్ తదితరులు ఉన్నారు.

## పారిశ్రామిక పెట్టుబడులకు
## అనుకూలం మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలు

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**

రాష్ట్రంలోని మంచిర్యాల పెద్దపల్లి జిల్లాలు పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూల మైన ప్రాంతాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం రాష్ట్రానికి పెట్టుబడు లు తీసుకురావాలనే లక్ష్యంతో దుబాయిలో ప్రముఖ పెట్టుబడిదారులతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో గనులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎడ్యుకేషన్, హెల్త్ సెక్టార్ లో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి మౌలిక వసతులన్నాయని, ఈ ప్రాంతాల్లో పెట్టుబడి పెడితే వేలాదిమందికి ఉపాధి అవకాశాలు సృష్టించ వచ్చునని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని తెలిపారు.



## తెలంగాణ రైజింగ్ - 2047
## సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవు తున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.inతెలంగాణారిసింగ్ అనే వెబ్సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పశు వైద్యశాలలో ఉత్తమ సేవలు అందాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


**టైమ్స్ ఆఫ్ వార్తా – మెదక్ జిల్లా ప్రతినిధి**



రేగోడు మండలం పశువైద్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. పశువులకు అందిస్తున్న టీకాలు, నులిపురుగుల నిర్మూలన తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యాలయంలో అందించే సేవలపై ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు
## జీడిఎంఓస్ నియామకానికి నోటిఫికేషన్

### ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రిన్సిపల్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్



**టైమ్స్ అఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి**

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ GDMO,S నియామకానికి ఒప్పంద ప్రాతిపదికన దరఖాస్తుల ఆహ్వానం.. సూపరిండెంట్. డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ వాక్– ఇన్ ఇంటర్వ్యూలు.28. 10 2025 రోజున ఉదయం 11 గంటల నుండి 03 గంటల వరకు మెదక్ కలెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ మెదక్ జిల్లా ప్రధాన ఆసుపత్రి కార్యాలయం సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు జీడిఎంఓస్ నియామకానికి ఒప్పంద ప్రాతిపదికన నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రిన్సిపల్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుడి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు ఖాళీలు( 11) ఉన్నాయని, అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ జిడిఎంఓస్ (01) పోస్టు కలదని సివిల్ అసిస్టెంట్ సర్జన్ వేతనం నెలకు(01) లక్ష రూపాయలుసివిల్ అసిస్టెంట్ సర్జన్(GDMO) కు వేతనం 52,351 ఇవ్వబడుతుందన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ అర్హతలు గురించి తెలియజేస్తూ ఏదైనా స్పెషలైజేషన్ ఎం.డీ/ఎం.ఎస్, డి.ఎన్బి అదనంగా ఎం.బి.బి.ఎస్ మరియు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అని తెలిపారు, అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జీ.డిఎంఓస్) పోస్టుకు ఎంబీబీఎస్ మరియు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించే చోట అమలు చేయబడుతుందని అభ్యర్థుల వయసు 01–08–2025 నాటికి 45 సంవత్సరాల లోపు ఉండాలని స్థానిక అభ్యర్థులకు, స్థానికేతర అభ్యర్థులకు ప్రాధాన్యంత ఇవ్వబడుతుంది అన్నారు. ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ అకాడమిక్ ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో స్టడీ సర్టిఫికెట్లు ధృవీకరించబడిన ఆధార్ కార్డు పాన్ కార్డుతో హాజరు కాగలరని తెలిపారు.

అభ్యర్థులపైఈ నియామకం పూర్తిగా ఒప్పంద ప్రాతిపదికన గరిష్టంగా 31 –3 –2026 వరకు లేదా అవసరాన్ని బట్టి ముందుగానే రద్దు చేయబడుతుందని నియామకమైన వారు మెదక్ జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో జిల్లా ప్రధాన ఆసుపత్రి మెదక్ జిల్లా సూపరిండెంట్ ఆధ్వర్యంలో పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 919394514999 ఈ నెంబర్కు సంప్రదించాలన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
22-10-2025


# మావోలంతా లొంగిపోవాలి

(మొదటి పేజీ తరువాయి)..

కోల్పోయిన అతని ముగ్గురు కుమారు లకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నా మన్నారు. వీటితో పాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. –2008, జూన్ 29న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో ఒక్కొ క్కరికి 200 గజాల స్థలం కేటాయించామని వెల్లడించారు. %ూశ్రీంశీ =ఘు\% – అడవి బిడ్డలకు ఇది నిజమైన దీపావళి %ూఎజవతీఅంవఎవత్% పోలీ స్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం తమ ప్రభుత్వానికి గర్వకారణ మన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందన్నారు. అదేవిధంగా, పాస్ పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని తెలిపారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. అలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నానన్నారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తోందన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చామని, డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశామన్నారు. %ూశ్రీంశీ =ఘు\% – జూబ్లీహిల్స్‌లో కెసిఆర్ ప్రచారం ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోందని, సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయన్నారు. మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయన్నారు. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్ అని కొనియాడారు. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణమన్నారు. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డిజిపి స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశామన్నారు. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచిందని తెలిపారు. సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వా త దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసిందన్నారు. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పిం చామని తెలిపారు. తీవ్రవాదులు, సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించామన్నారు. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నామని వెల్లడించారు.. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఎఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్ఐ, సిఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డిఎస్పీ, , అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపిఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ తమ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందన్నారు.

## బస్తీ దవాఖానాను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

**కనీస మౌలిక సదుపాయాలు లేని బస్తి దావఖానాలు..**

**ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని నేటి ప్రభుత్వ దుస్థితి..కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్ జనతానగర్ లోని బస్తీ దవాఖానాను పరిశీలించారు.. బస్తీ దవాఖానాలో ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు..అలాగే ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని... వెంటనే ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో కావాల్సినవి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందుబాటులోకి బస్తీ దవాఖానాలు తీసుకొచ్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా గాలికి వదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పై ఉన్న చిత్తశుద్ధి ఏంటో కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని ఇప్పటికైనా మేల్కొని నిరుపేదలకు ఉపయోగపడే బస్తీ దవాఖానాలు విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబురావు...మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబు రావు...అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,అంబటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన దశరథ్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును బిజెపి నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు సహకారం తో దశరథం కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. తదనంతరం ఇంటింటికి తిరుగుతూ జివిస్టి వల్ల వివిధ వస్తువుల మీద తగ్గిన ధరల గురించి అవగాహనా కల్పించడం జరిగిందన్నారు . ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి నరేష్ మహంకాళి, నాయకులు ప్రణయ్, సంజీవ్, ధర్మా రెడ్డి, శ్రీనివాస్, అక్కల నవీన్, వెంకటేష్, పరుశరామ్, రోషన్, నాగభూషణం, రవి, నితిన్, తిరుపతి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ర్యాలీ..

**పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో వారి విజయాన్ని కోరుకుంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి నామినేషన్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో లంకల దీపక్ రెడ్డి ఘన విజయాన్ని సాధించి, ప్రాంత అభివృద్ధికి బీజేపీ పాలనను తీసుకువస్తారని అన్నారు. ప్రజల సేవే తమ పార్టీ లక్ష్యమని, అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమ పాలన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కూకట్ పల్లి నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని బీజేపీ బలం, ఐక్యతను ప్రతిబింబించారని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతా గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి

**మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేల సమీక్షలో ఎమ్మెల్యే కృష్ణా రావు..**



టైమ్స్ ఆఫ్ వార్త–కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మాగంటి సునీతా గోపీనాథ్ గెలిపే లక్ష్యంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు నేతృత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ కు సంబంధించి పరిశీలకులు.. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు క్రాంతి కిరణ్.. భూపాల్ రెడ్డి.. పద్మా దేవేందర్ రెడ్డి..ఏమ్మెల్సీ యాదవ్ రెడ్డి.. తిరుపతి రెడ్డి, ఒంటేరు ప్రతాపరెడ్డి.. ఆదర్శ్ రెడ్డి.. రాజ నర్స్, కోఆర్డినేటర్ సతీష్ అరోరాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ జూబ్లీహిల్స్ లో అత్యధికంగా నిరుపేదలు నివసిస్తున్న నేపథ్యంలో గత పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు అందాయి అని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత విధ్వంసం జరిగిందో ప్రజలకు తెలుస్తుందని ఇవన్నీ కూడా ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు...

## హిందూ స్మశానవాటిక సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక లో సుమారు యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, వాచ్ మాన్ రూమ్ నిర్మాణ పనులను కూడా త్వరలో పూర్తిచేసి అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## బస్తీ దావకానకు సుస్తీ చేసింది

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బస్తీ దావఖానా లను పట్టించుకోవడం లేదు..**

**బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ హయాంలో ప్రారంబించిన బస్తీ దావకానాలు ప్రస్తుత ప్రస్తుతంలో ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు124 డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లోని బస్తీ దావఖానా లో పరిశీలించి, వాటిలో సకాలంలో నిధులు మంజూరు చేస్తున్నారా , దావఖానా లో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు సకాలంలో ఇస్తున్నార లేదా, దావఖానా లో వచ్చే పేషెంట్స్ కి ఎలాంటి చికిత్సలు నిర్వహిస్తున్నారో, ఇతర ముఖ్య వసతులు కల్పిస్తున్నారా లేదా అనే విషయాల్ని దావఖానా లోని సిబ్బందిని అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు.. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రతీ పేద వాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి అందుబాటులో ఉండేలా రాష్ట్రం అంతటా ఈ బస్తీ దావఖానా ను ప్రారంభించారు. కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ దావఖానా లను పట్టించుకోవడమే లేదు అందులో చాలా వరకు మందుల కొరత ఉంది, కొన్ని టెస్టులకు కావాల్సిన పరికరాలు కూడా లేకపోవడంతో సిబ్బంది కూడా ఏమీ చేయలేకపోతున్నారు, దావఖానా పరిసరాల్లో కూడా శుభ్రంగా లేకుండా పోయింది, కనీసం అందులో పనులు చేస్తున్న సిబ్బందికి కూడా సకాలంలో వేతనాలు లేక వారు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఈ సమస్యలన్నీ ఇప్పటికైనా దృష్టిలో పెట్టుకుని తక్షణమే పరిష్కరించాలనిసంబందిత అధికారులను కోరారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు రాము, శ్రీనివాస్, వెంకటేష్, రాములు గౌడ్, సాయి, రమేష్ సాగర్, శ్రీకాంత్, ఖాజా, ఫజల్, సురేష్, నవీన్, నాని, ప్రీతి, లక్ష్మి, తదితరులున్నారు.

## బస్తీ దవాఖానాను పరిశీలించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లోని బస్తీ దవాఖానాను స్థానిక నాయకులు బస్తీ వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మాట్లాడుతూ, దవాఖానాలో ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు గత ఆరు నెలలుగా జీతాలు సక్రమంగా అందడం లేదని, అలాగే ప్రజలకు అవసరమైన మందులు, ల్యాబ్ రిపోర్ట్ తీసుకురావడానికి సంబంధించిన రవాణా ఖర్చుల బిల్లు హాస్పిటల్ కి సంబంధించిన మెయింటెనెన్స్ బిల్లులు చాలా కాలంగా రావడం లేదని పేర్కొన్నారు. జీతాలు రాక, బిల్లులు రాక హాస్పిటల్ స్టాఫ్ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా బస్తీ దవాఖానాలను ప్రజల కోసం ప్రారంభించారు. కెసిఆర్ మీద కోపం తో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డాక్టర్లకి జీతాలు ఇవ్వక ట్రాన్స్పోర్ట్ , మైంటెనెన్సు డబ్బులు ఇవ్వక బస్తి దవఖానాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాలని దృష్టిలో పెట్టుకొని వెంటనే డాక్టర్లకు జీతాలను ఇవ్వాలని, మెయింటెనెన్స్ డబ్బులు రవాణాకు సంబంధించిన డబ్బులు చెల్లించాలని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, రామచందర్, ప్రవీణ్, నరసింహారెడ్డి, విద్యాసాగర్, రమేష్ రావు, శ్యామ్ రావు, సోమయ్య, వాసు, శ్రీనివాస్, రవి, మోహన్ చారి, వినోద్, వెంకటేశ్వరరావు, మాధవి రెడ్డి, విజయలక్ష్మి, రాధిక, అనురాధ, శైలజ, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## పుతిన్-ట్రంప్‌ల భేటీ వాయిదా..?

ఏండ్ల తరబడి సాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలని ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులతో ఇప్పటికే పలుమార్లు భేటీ అయ్యారు. దీంతో ఇరుదేశాల మధ్య కొంతమేరకు కాల్పుల విరమణతో ట్రంప్ విజయం సాధించారు. శాశ్వత పరిష్కారం దిశగా ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఆ సమయంలోనే హంగరీలో మరోసారి భేటీ అవ్వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. అయితే ఈ సమావేశం వాయిదా పడనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరుదేశాల అధ్యక్షుల సమావేశానికి ముందు అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో, సెర్గీ లావ్రోవ్‌ల మధ్య సమావేశం జరగాల్సి ఉంది. అయితే ఇది నిరవధికంగా వాయిదా పడిందని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. అధ్యక్షుల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లలో భాగంగా నిర్మాణాత్మక చర్చలు జరిపేందుకుగాను వీరు భేటీ కావాల్సి ఉందని రష్యా తెలిపింది. ఈ సమావేశం నిలిచిపోవడానికి గల కారణాలు స్పష్టంగా తెలియలేదు. ఈ క్రమంలోనే రూబియో, లావ్రోవ్‌లు సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. యుద్ధానికి శాశ్వత పరిష్కారం ఇచ్చేందుకు.. రష్యా, అమెరికాల మధ్య సహకారానికి సంబంధించి ఈ భేటీ ప్రాముఖ్యతను రూబియో చెప్పినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066